
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట


శుక్రవారం, డిసెంబర్ 5, 2025
పేజీలు: 6


### మైక్రో అబ్జర్వర్లే ఎన్నికల పారదర్శకతకు
# ఆధారం

## గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి : పరిశీలకురాలు కాత్యాయని దేవి



**మహబూబ్ నగర్ డిసెంబర్ 04**
**( ప్రజా జ్యోతి బ్యూరో )**

గ్రామ పంచాయతీ ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా సాగడానికి మైక్రో అబ్జర్వర్ల (సూక్ష్మ పరిశీలకుల) పాత్ర అత్యంత కీలకమని రాష్ట్ర సాధారణ ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయని దేవి అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో మైక్రో అబ్జర్వర్లను ఉద్దేశించి ఆమె మాట్లాడారు.జిల్లాలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేకంగా మైక్రో అబ్జర్వర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో జరిగే అన్ని ప్రక్రియలను మైక్రో అబ్జర్వర్లు నిష్పక్షపాతంగా గమనించి, అవసరమైతే ఎన్నికల సిబ్బందికి మార్గదర్శనం చేయాలని సూచించారుఎన్నికల నియమాలు, మార్గదర్శకాలు, ఖర్చుల నియంత్రణ, పోలింగ్ కేంద్రాల్లో జరిగే ప్రతీ అంశాన్ని రికార్డు చేసి సంబంధిత అధికారులకు నివేదిక రూపంలో సమర్పించడం తప్పనిసరి అని ఆమె స్పష్టం చేశారు. అవసరమైతే మైక్రో అబ్జర్వర్ల నివేదిక ఆధారంగా రీపోలింగ్ చేసే అవకాశం కూడా ఉందని గుర్తు చేశారు. జిల్లా ఎన్నికల యంత్రాంగం సమర్థంగా పనిచేస్తున్నప్పటికీ, పోలింగ్ సమయంలో తీసుకోవాల్సిన తక్షణ నిర్ణయాల్లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర అత్యంత కీలకమని ఆమె పేర్కొన్నారు. గ్రామీణ స్థాయి ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా సాగేందుకు మైక్రో అబ్జర్వర్లు కీలక భూమిక పోషిస్తారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జెడ్పీసీ ఈ.ఓ వెంకట రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు బాలు యాదవ్, సాయిబాబా, మైక్రో అబ్జర్వర్ నోడల్ అధికారి ఎల్.డి.ఎం. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్వా మద్యం షాపులో మంత్రి జోక్యం?

## ఒక షాపుకు లైసెన్స్ మంజూరు మరో షాపుకు బ్రేక్ వేసిన ఎక్సైజ్ అధికారులు



2 లో

# జిల్లా కాంగ్రెస్‌కు కొత్త ఊపు

## టిపిసీసీ నేత వినోద్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డిసిసి అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్

**మహబూబ్ నగర్ డిసెంబర్ 04**
**( ప్రజా జ్యోతి బ్యూరో )**

జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత దిశగా నూతనంగా నియమితులైన డిసిసి అధ్యక్షుడు అగంపల్లి సంజీవ్ ముదిరాజ్ గురువారం టిపిసీసీ జనరల్ సెక్రటరీ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎస్. వినోద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం, కార్యకర్తల సమన్వయం, గ్రామస్థాయి కమిటీల పునర్వ్యవస్థీకరణపై చర్చలు జరిగాయి. పార్టీ పునరుద్ధరణ, ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలు, స్థానిక ఎన్నికలకు పార్టీ సిద్ధత వంటి అంశాలను ఇద్దరూ సమీక్షించినట్లు సమాచారం.

- మిగతా 2లో..






# నర్వా మద్యం షాపులో మంత్రి జోక్యం

**నర్వ డిసెంబర్ 4 ప్రజా జ్యోతి**

నర్వా మండల కేంద్రంలోని మద్యం 75 నెంబర్ గల మద్యం చాపుకు లైసెన్సు విషయంలో అధికార పార్టీ నాయకులు తమ అడ్డలోనే షాపులను పెట్టాలని ఎక్సైజ్ అధికారులపై మంత్రితో ఒత్తిడి తీసుకురావడంతో మూడు రోజుల తర్వాత ఒక షాపుకు ఎక్సైజ్ అధికారులు లైసెన్స్ ఇచ్చి మరో షాపుకు లైసెన్స్ బ్రేక్ వేసిన సంఘటన నర్వ మండల కేంద్రంలో చోటు చేసుకుంది, ఈ విషయంపై మద్యం షాపు సిండికేట్ తెందర్దారులు దండు అయ్యప్ప, డాక్టర్ శంకర్, వీరికి మద్దతుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుడిసె వెంకటయ్యలు మాట్లాడుతూ తమపై అధికార పార్టీ మండల అధ్యక్షులు జాప్యం చేయిస్తున్నాడని అన్నారు , రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాలు డిసెంబర్ 1 నుండి ప్రారంభమైనప్పటికీ నర్వ మండల కేంద్రంలో మాత్రం అధికార పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మంత్రి చెప్పాడని మా లైసెన్స్ ఇవ్వకుండా తాను అనుకూలమైన జాగలోనే మద్యం షాపును ఉంచాలని సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారు లతో బెదిరిస్తూ నేటికి ఐదు రోజులైనప్పటికీ కూడా మా షాపుకు అగ్రిమెంట్ తీసుకోలేదు లైసెన్స్ ఇవ్వడం లేదని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేస్తూ గురువారం మీడియా సమావేశంలో మాట్లాడారు

సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి మద్యము టెండర్ల షాపు నెంబర్ లక్కీ డిప్ ద్వారా 75 షాపు నెంబర్ షాపులను దక్కించుకున్న వారిపై అధికార పార్టీ మండల నాయకుడు ఒకరు తమ స్థలములను షాపులను ఏర్పాటు చేయాలని వారిపై ఒత్తిడి తీసుకొచ్చారు అందులో ఒక షాపుకు వారు అంగీకారం చెప్పగా గతంలో ఉన్న మరో షాపుల్లో షాపును ఏర్పాటు చేసుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నప్పటికీ లేదు లేదు తను తమ స్థాలములన్ని ఏర్పాటు చేయాలని అధికార పార్టీ చెందిన సదరు వ్యక్తి మంత్రి వాకిటి శ్రీహరి తో ఎక్సైజ్ అధికారుల పై ఒత్తిడి తీసుకొచ్చి ఆ లైసెన్సు బ్రేక్ వేయించడం ఎంతవరకు సమంజసం అన్నారు

షాపు ఏర్పాటు విషయంలో ఇదేమి రాజకీయం అని వారు ఆరోపించారు, ప్రస్తుతం ఎన్నికల సమయంలో మండల ప్రజలు నిత్యం మద్యం కోసం ఆరాటపడుతున్నారని అన్నారు, మద్యం దుకాణం యజమానికి కూడా లక్షల్లో నష్టం వాటిల్లుతుందని వారన్నారు, ఏది ఏమైనా అధికార పార్టీ నాయకుల ఆగడాలు సరైనవి కావని వారు ఆరోపించారు,

ఎక్సైజ్అధికారుల తీరు పట్ల విమర్శలు ఎదురవుతున్నాయి అన్నారు

# గ్రామ ఎన్నికల పరిశీలనతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

**అదనపు కలెక్టర్ రెవెన్యూ పర్యటనలో కీలక సూచనలు**

**మహబూబ్ నగర్ డిసెంబర్ 04 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి అంతరాయాలు లేకుండా కొనసాగాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ అధికారులకు సూచించారు. గురువారం ఆయన అడ్డాకుల్, శాఖాపూర్, మూసాపేట మండల ప్రాంతాల్లో నామినేషన్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు.

అడ్డాకుల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రెండు నామినేషన్ సేకరణ కేంద్రాల్లో జరుగుతున్న విధానాలను పరిశీలించి, సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. నామినేషన్ వేయడానికి వచ్చే అభ్యర్థుల వెంట అధిక సంఖ్యలో ప్రజలు రాకుండా చూడాలని పోలీసులకు సూచించారు. అలాగే నామినేషన్ సంబంధిత సందేహాలకు సకాలంలో సమాధానమివ్వాలని, అభ్యర్థులు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

తరువాత శాఖాపూర్ గ్రామ పంచాయతీ నామినేషన్ కేంద్రాన్ని తహసీల్దార్, ఎంపీడీవోతో కలిసి పరిశీలించారు. అనంతరం మూసాపేట మండల కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న వ్యవస్థను సమీక్షించారు.

ఎన్నికల పరిశీలన అనంతరం అదనపు కలెక్టర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా తనిఖీ చేశారు. అడ్డాకుల్ మండలం శాఖాపూర్ గ్రామం, కోయిలకొండ మండల కేంద్రాల్లో కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్య



బస్తాల తూకం, తూర్పారబట్టే ప్రక్రియలను పరిశీలించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు వెంటనే జరగాలని, ట్యాబ్ ఎంట్రీలు ఆలస్యం కాకుండా చేయాలని, రైతుల బ్యాంక్ ఖాతాల్లో చెల్లింపులు త్వరగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నర్వలో ఘనంగా ఆంజనేయ స్వామి రథోత్సవం



## అన్నదాన కార్యక్రమం

**నర్వ డిసెంబర్ 4 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని బయట ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద నూటొక్క తీరు సందర్భంగా గురువారం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, గ్రామానికి చెందిన బంగ్లా తిమ్మారెడ్డి, తనయుడు బంగ్లా శ్రీనివాసరెడ్డి , ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, సాయంత్రము రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, రతాన్ని గ్రామస్తులు గ్రామ పురవీధుల గుండా తిప్పుతూ గ్రామస్తులకు దర్శనం ఇప్పించారు, అనంతరం పల్లకి సేవ రాత్రి భజనలు తదితర కార్యక్రమాలను నిర్వహించారు, ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# జిల్లా కాంగ్రెస్‌కు కొత్త ఊపు

సమావేశంలో సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేసే క్రమంలో, ప్రతి కార్యకర్తతో సమన్వయంగా పనిచేసి, పార్టీ బలపరచడమే ప్రధాన లక్ష్యమని చెప్పారు. రేపు నిర్వహించనున్న ప్రమాణస్వీకార కార్యక్రమానికి వినోద్ కుమార్‌ను హాజరు కావాలని ఆయన ఆహ్వానించారు.

అనంతరం వినోద్ కుమార్, నూతన జిల్లా అధ్యక్ష బాధ్యతలు స్వీకరించబోతున్న సంజీవ్ ముదిరాజ్‌ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. పార్టీ పునరుత్తేజ దిశగా పనిచేయాలనే సూచనలు ఇచ్చారు. జిల్లా స్థాయిలో కాంగ్రెస్‌కు మంచి అవకాశాలు ఉన్న నేపథ్యంలో, కార్యకర్తలను చైతన్యపరచి పార్టీని విజయపథంలో నడిపించాలనే అభిలాష వ్యక్తం చేశారు. ఈ భేటీతో జిల్లాలో కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొన్నట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

## నామినేషన్ల జోరు..పెద్ద మారూర్ క్లస్టర్‌లో ఎన్నికల సందడి - సర్పంచ్ నామినేషన్ల రద్దీ



**చిన్నంబావి డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి)**


వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద మారూర్ గ్రామ క్లస్టర్ గ్రామాల్లో సర్పంచ్, వార్డ్ సభ్యుల నామినేషన్ల ప్రక్రియ సందడిగా సాగింది. చిన్నంబావి, చిన్నమారూర్, పెద్ద మారూర్ గ్రామాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ తమ నామినేషన్లను వరుసగా దాఖలు చేశారు. గ్రామాల్లో ఎన్నికల వేళ ఉత్సాహం నెలకొనగా, అభ్యర్థుల అనుచరులు కూడా భారీగా హాజరయ్యారు.స్థానిక ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు, రెవెన్యూ అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. నామినేషన్ కేంద్రాల వద్ద క్యూలైన్లు, కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి పర్యవేక్షణను మరింత బలోపేతం చేశారు.అభ్యర్థుల నామినేషన్లతో గ్రామ పంచాయతీల్లో ఎన్నికల హోరాహోరీ పోరు సూచనలు కనిపిస్తున్నాయి.

## సర్పంచ్ అభ్యర్థిగా బిజెపి అభ్యర్థి నామినేషన్ దాఖలు

**-బీఆర్ఎస్,బీజేపీ మద్దతుతో బొందిలి కమలా బాయి నామినేషన్ దాఖలు**

**చిన్నంబావి డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని బెక్కెం గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మద్దతుతో పోటీ చేస్తున్న బొందిలి కమలాబాయి, రాజ్‌కమల్ సింగ్ గురువారం అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు. బెక్కెం గ్రామపంచాయతీ క్లస్టర్ పరిధిలోని నామినేషన్ కేంద్రంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఆమె నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా కమలాబాయి మాట్లాడుతూ, తనకు అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. గ్రామ ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయడమే తన లక్ష్యమని, మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నాయకులు బి. దారాసింగ్, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు గజ్జె ఈదన్న,గోపీనాయుడు, రాజ్ సింగ్, ధర్మపాల్ సింగ్, శివానంద్ సింగ్, కాంతయ్యతో పాటు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ వర్కర్స్ జిల్లా5వ,మహాసభను విజయవంతం చేద్దాం





**-ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్**

**గద్వాల (ప్రజా జ్యోతి) డిసెంబర్ 04:**
గద్వాల్ జిల్లా కేంద్రంలో ఐఎఫ్టియు ఆఫీసులో విలేకరుల సమావేశంలో జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ..కార్మికుల వేతనాలు పెంచి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,8 గంటల పని విధానమే కొనసాగించాలని,2024 జనాభా ప్రకారం ఉద్యోగ సిబ్బందిని నియమించి పని ఒత్తిడి తగ్గించాలని ఐఎఫ్టియు ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తుందని తెలిపారు.కనీస వేతనాలు 26,000 కు సవరించి అమలు చేయాలిడిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు తొలగించడం ఆపాలి.ప్రమాద మరణానికి 30 లక్షల రూపాయలు కల్పించాలి సహజ మరణానికి ఐదు లక్షలు బీమా కల్పించాలి.కార్మికుల సమస్యల కోసం పోరాడుతూనే కార్మికుల వేతనాలు రెగ్యులర్గా చెల్లించాలని,పీఎఫ్ ఈఎస్ఐ చట్టాలను వర్తింపచేయాలని,అక్రమ తొలగింపులు ఆపాలని అనేక సమస్యలపై ఎన్నెన్నో ఆధ్వర్యంలో ఆందోళనలు చేయడం జరిగిందని తెలిపారు. సమస్యలు తీరని పక్షంలో సెక్రటేరియట్ ముట్టడిస్తామని తెలిపారు.ఈకార్య క్రమంలోతిమ్మప్ప,గోవిందు, ప్రవీణు,తిమ్మన్న, మద్దిలేటి,తాయమ్మ, జైఅన్న,రాజు,వెంకటేష్ బుడ్డన్న ,జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్లు



**అడ్డాకుల. డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి)**
స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నామినేషన్ ల పర్వంలో రెండవ రోజైన గురువారం సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు భాజా భజంత్రీలతో నృత్యాలు చేస్తూ, టపాకాయలు కాలుస్తూ, వార్డు సభ్యులను, ప్రజలను వెంటవేసుకొని నామినేషన్లు వేశారు. మధ్యాహ్నం నుండి నామినేషన్ల పర్వం జోరుగా కొనసాగింది. కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి పార్టీలు బలపరిచిన అభ్యర్థులతో పాటు వివిధ పార్టీలకు చెందిన రెబల్ అభ్యర్థులు రాత్రి 8 గంటల వరకు క్యూ లైన్ లో నిలబడి నామినేషన్లు వేశారు.

# ఉంగరం గుర్తుకు ఊపందుకున్న మద్దతు

**మాచన్‌పల్లిలో వెంకటయ్య ప్రచారానికి ప్రజల స్పందన**

**గ్రామ సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని అభ్యర్థి హామీ**



**మహబూబ్ నగర్ డిసెంబర్ 04 ( ప్రజా జ్యోతి)**
గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మాచన్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి వెంకటయ్య ప్రచారం వేగం పెంచారు. ఉదయం నుంచే గ్రామంలోని ప్రధాన వీధులు, చిన్న బస్తీలు, చివరి ఇళ్ల వరకు వెళ్లి ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకున్నారు. గ్రామస్తులు వెంకటయ్యను ఆత్మీయంగా స్వాగతించగా, ఆయన చెప్పిన అభివృద్ధి ప్రణాళికలకు సానుకూల స్పందన వ్యక్తమైంది.ప్రచారంలో వెంకటయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామంలో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రోడ్లు, తాగునీటి సమస్య, డ్రెయినేజ్, వీధి లైట్లు, ఆసుపత్రి సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. ఈ సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు.అలాగే గ్రామ యువత ఉపాధి అవకాశాలు, మహిళల సంక్షేమ పథకాలు, రైతులకు సాగునీటి సదుపాయాల మెరుగుదల కూడా తన లక్ష్యాల్లో భాగమేనని పేర్కొన్నారు. ప్రజలు ఏ సమస్య చెప్పినా దానిని బాధ్యతగా తీసుకుని తక్షణ చర్యలు తీసుకునే నాయకత్వం తనదేనని వెంకటయ్య హామీ ఇచ్చారు.రాబోయే ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలను కోరిన వెంకటయ్యకు గ్రామస్తులు పెద్దఎత్తున మద్దతు తెలిపారు. ప్రచారంలో గ్రామ యువత, స్థానిక నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనగా, గ్రామంలో ఎన్నికల ప్రచారం మరింత పెరిగింది.

## బ్యాట్ గుర్తుకు భారీ స్పందన

**మంగి ఆశ ఇంటింటా ప్రచారం వేగం**

**ఇప్పలపల్లి ప్రజల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ఉత్సాహపూర్వక స్వాగతం**



**మహబూబ్ నగర్ డిసెంబర్ 04 ( ప్రజా జ్యోతి)**
గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఇప్పలపల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి మంగి ఆశ ప్రచారంలో వేగం పెంచారు. ఆమె బుధవారం గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థించారు.ప్రచారం సమయంలో మంగి ఆశ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. గ్రామంలో విద్య, ఆరోగ్యం, సౌకర్యాలు, మౌలిక వసతులు మరియు సామాజిక సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తానని స్పష్టం చేశారు. యువత, విద్యార్థులు, వృద్ధులు మరియు రైతుల సమస్యలను ప్రత్యేకంగా గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆమె హామీ ఇచ్చారు.ప్రచారం సందర్భంగా గ్రామస్తులు మంగి ఆశకు ఉత్సాహపూర్వక స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడిన ఆమె ప్రచారం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ఆమె పోటీ బలంగా కొనసాగుతున్నదని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# గ్రామపంచాయతీ సర్పంచు పదవిపై వ్యామోహం పెరిగిన ఇద్దరు అన్నదమ్ములకు పోటీ

**ఒకే ఇంట్లో ఇద్దరు అన్నదమ్ములు సర్పంచు కుర్చీకి పోటీ**

**అన్నదమ్ముల మధ్యన బస్తీమే సవాల్ గా మారిన సర్పంచ్ పదవి**

**రామాపురం గ్రామంలో రాజకీయం వేడెక్కుతుంది**





**కొల్లాపూర్ డిసెంబర్ 4 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ మండలం రామాపురం గ్రామంలో అధికార పార్టీ వైపు అన్న ప్రతిపక్ష పార్టీ వైపు తమ్ముడు ప్రధానంగా కొల్లాపూర్ నియోజక వర్గంలో ఆసక్తికరంగా మారిన రాజకీయం ఒకే ఇంట్లో ఇద్దరు అన్నదమ్ములు బిఆర్ఎస్ పార్టీ నుంచి సర్పంచ్ అభ్యర్థిగా కొమ్ము గోపాల్ యాదవ్. కాంగ్రెస్ పార్టీ నుండి (తమ్ముడు) అయినా కొమ్ము రాజు యాదవ్. ఇద్దరు పోటీలో తలబడుతున్నారు గ్రామంలో ప్రజల ఓట్లు ఇద్దరి అన్నదమ్ము సవాలుగా మారిన గ్రామపంచాయతీ రామాపురం ఇందులో టిఆర్ఎస్ పార్టీ నుంచి నిలబడిన గోపాల్ అన్నను ఎక్కువగా గ్రామ ప్రజలు ఆరాధిస్తున్నట్లు ప్రచారం. అనంతరం తల్లిదండ్రులకు కుటుంబంలో ఇద్దరూ తండ్రికి సమానము కానీ రాజకీయంలో ఇద్దరూ ఉన్నారు. కుటుంబంలో తలనొప్పిగా మారిన రామాపురం గ్రామపంచాయతీ రాజకీయాలు అన్నదమ్ముల పైన రామాపురం గ్రామంలో వీధి వీధిన ఇద్దరి అన్నదమ్ముల గురించి చర్చలు కొనసాగాయి ఇద్దరిలో ఎవరికీ ఓటు వేయాలో అనే భ్రమలో ఉన్న రామాపురం గ్రామ ప్రజలు. అన్నను మించిన తమ్ముడు. తమ్ముడిని మించిన అన్న ఇద్దరు గ్రామంలో సమానత్వంగా ఉన్న వ్యక్తులు రోజురోజుకు ప్రచారం దూకుడు పెంచుకుంటున్న అన్నదమ్ములు ఇంకా రేపటి సమయం ఉన్నది విత్ డ్రా ల సమయంలో ఇద్గరి అన్న దమ్ముల మధ్యన కాం ప్రమైజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయా లేవా అనే ఆలోచనలో రామాపురం గ్రామ ప్రజల ఎదురుచూపులు. అయితే ఇందులోనే ఒక తిరకాసు ఉన్నది ఎందుకంటే గ్రామ అభివృద్ధికై ఇద్దరు ఒకటిగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తే బాగుంటుందని ఆలోచన అభిప్రాయాలు ప్రజల్లో అక్కడక్కడ మెదులుతూ ఉన్నాయి. కానీ అన్నదమ్ముల మధ్యన సై అంటూ సై సిద్ధంగా ఉన్న అభ్యర్థులు పచ్చి గడ్డి వేస్తే ఇద్దరి మధ్యలో బగ్గుమన్నట్లు ఉన్నది ఈ వేడి చల్లారేది ఎప్పుడు వేచి చూద్దాం.రామాపురం గ్రామం సర్పంచ్ రిజర్వేషన్ బిసి జనరల్ అయినందున మొత్తము ఓట్లు గ్రామంలో 1700 అందులో భాగంగా యాదవులు అధిక సంఖ్యలో ఉన్నారు. రెండవ స్థానంలో ఎస్సీలు ఉన్నారు టిఆర్ఎస్ అభ్యర్థి తగ్గేదే లేదు అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తగ్గేదే లేదు అని రెండు పార్టీల మధ్యలో వరావూరిగా రాజకీయ రగడ మొదలైంది.

## గుర్తు తెలియని మహిళా మృతదేహం

**-ఎవరైన గుర్తు పట్టినట్లు అయితే మానవపాడు ఎస్ఐ కి తెలుపగలరు**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)**
డిసెంబర్ 04:జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల పరిధిలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఆర్డీఎస్ కాలవపై గుర్తుతెలియని మహిళా మృతదేహం లభ్యమ య్యింది.అట్టి విషయం తెలుసుకున్న మానవపాడు ఎస్ఐ సంఘటన స్థలంకు చేరుకుని దర్యాప్తు చేపట్టారు.ఎస్ఐ మాట్లా డుతూ..ఎవరైనా ఈ మహిళ మృతదేహాన్ని గుర్తిస్తే వెంటనే ఎస్ ఐ చంద్రకాంత్ కి తెలిపారు. మృతురాలు పసుపుపచ్చ జాకెట్ ధరించి ఉంది. సుమారు 70 సం" ఉండవచ్చు ఎవరైన ఈ ఫోన్ నెంబర్ కి చేయగలరు 8712670288.

# చిన్నారుల భవిష్యత్ బలోపేతం దిశగా అడుగులు

**-దివిటిపల్లిలో అంగన్వాడీ పిల్లలకు యూనిఫార్మ్ పంపిణీ**
**-డిజిటల్ లెర్నింగ్‌తో అంగన్వాడీలను మోడల్ కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామంటున్న ఎమ్మెల్యే**

**మహబూబ్ నగర్ డిసెంబర్ 04 ( ప్రజా జ్యోతి బ్యూరో)**

దివిటిపల్లి ప్రాంతంలోని అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న చిన్నారులకు ఏకరూప దుస్తులను గురువారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు. చిన్నారులను ఆత్మీయంగా పలకరిస్తూ, వారి ఆరోగ్యం, పోషణ, విద్యా సదుపాయాలపై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ "అంగన్వాడీలు చిన్నారుల భవిష్యత్ నిర్మాణానికి పునాది. ప్రభుత్వం అందిస్తున్న సేవలు ప్రతి పిల్లవాడికి సమానంగా చేరాలన్నది మా ధ్యేయం. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్యలో ఎలాంటి రాజీపడము" అని పేర్కొన్నారు. అదే విధంగా అంగన్వాడీ కేంద్రాల్లో ఆధునిక బోధన విధానాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రొజెక్టర్ ద్వారా యానిమేషన్ ఆధారంగా పాఠాలు చెప్పే డిజిటల్ లెర్నింగ్ సిస్టమ్‌ను పలు కేంద్రాల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించినట్లు చెప్పారు. త్వరలో మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని అంగన్వాడీల్లో ఈ విధానం



అమలు చేయనున్నట్లు ప్రకటించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథుల్ని అలరించాయి. కార్యక్రమంలో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జి గోనెల శ్రీనివాసులు, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, జేసీఆర్, కోస్గి శివప్రసాద్ రెడ్డి, చర్ల శ్రీనివాసులు, అంగన్వాడీ టీచర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉంగరం గుర్తుకు ఊపిరి పోసిన మద్దతు

**పోతన్‌పల్లిలో అబ్దుల్ ఖాదర్‌కు ప్రజల ఆదరణ**

**- గ్రామ అభివృద్ధే ఏకైక లక్ష్యం అని అభ్యర్థి హామీ**



**మహబూబ్ నగర్ డిసెంబర్ 04 ( ప్రజా జ్యోతి)**

పోతన్‌పల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్ ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేశారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు, కోరుతున్న అవసరాలను ఆత్మీయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఖాదర్‌కి సానుకూలంగా స్పందించారు. అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నట్లుగా తెలిపారు. శుద్ధి తాగునీటి సరఫరా, రోడ్ల విస్తరణ, కాలువల మరమ్మతులు, ప్రజా సేవల బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు హామీ ఇచ్చారు. "మీరు వేసే ఒక్క ఓటు అభివృద్ధికి బలం%%% మీరు నమ్మితే నేను పనిచేస్తా" అని ఖాదర్ ప్రజలను అభ్యర్థించారు. రాబోయే ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు మద్దతు ఇవ్వాలని కోరుతూ, గ్రామ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ప్రచారంలో స్థానిక యువత, మహిళలు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పెద్ద మొత్తంలో పాల్గొనడంతో పోతన్‌పల్లి గ్రామం ఎన్నికల సందడితో కళకళలాడింది.

# మల్దకల్ తిమ్మప్ప స్వామి జాతర బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ





**గద్వాల (ప్రజా జ్యోతి) డిసెంబర్ 04:**

మల్దకల్ మండల కేంద్రంలో ఆదిశిల క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన మల్దకల్ పూర్వంలో మొదల్‌కల్‌గా పిలువబడేది. శ్రీ స్వయంభు లక్ష్మీ వేంకటేశ్వర స్వామి తిమ్మప్ప స్వామి జాతర సందర్భంలో భక్తుల రద్దీ భారీగా ఉంటుందని అంచనా నేపథ్యంలో, జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు స్వయంగా జాతర స్థలాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ఎక్కడా ఎలాంటి అయోమయం లేకుండా భక్తులు స్వామి ని దర్శించుకునేలా పటిష్టమైన బందోబస్తు అమలు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. పార్కింగ్ ఏర్పాటు విషయంలో అయిజ వైపు నుంచి వచ్చే వాహనాలకు కేజీవీబీ పాఠశాల పక్కన, గద్వాల్ వైపు నుంచి వచ్చే వాహనాలకు పీఎచ్‌సీ సెంటర్ వద్ద, ఎలుకూరు వైపు నుండి వచ్చే వాహనాలకు ట్రినిటీ స్కూల్ వద్ద, మద్దెలబండ నుంచి వచ్చే వాహనాలకు మల్లకల్ ఎంట్రెన్స్ వద్ద మొత్తం నాలుగు దిశల్లో నాలుగు పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వివరించారు. దేవాలయానికి వెళ్లే మార్గాలు, క్యూ లైన్ బారికేడ్లు ఎంట్రీ ఎగ్జిట్ ద్వారాలు ప్రముఖుల ప్రవేశ మార్గాలు వంటి అంశాల్లో సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు ఇచ్చారు. ఇంకా బలోపేతం చేయాల్సిన అవసరమైన ఏర్పాట్లపై ఆదేశాలు జారీ చేశారు. ఐదు రోజుల పాటు రెండు షిఫ్టులుగా భారీ బందోబస్తు మోహరించిన నేపథ్యంలో ప్రతి పోలీసు సిబ్బంది తాము కేటాయించిన ప్రదేశాల్లో పూర్తిగా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. భక్తుల రద్దీ అత్యధికంగా ఉండే రథోత్సవం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, ఆకతాయిలను అణచివేసేందుకు షీ టీమ్‌లను మఫ్టీలో ఫుట్ పెట్రోలింగ్‌లో ఉంచాలని, అలాగే పిక్ ప్యాకెటర్లు వంటి నేరస్తుల పట్ల సీసీఎస్ టీమ్‌లు కూడా మఫ్టీలో



అలర్ట్‌గా మోహరించాల్సిందిగా సూచించారు. భక్తులకు తాగునీరు, దారి చూపే సూచికలు, అత్యవసర సేవలు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉండేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ ఆదేశించారు. ప్రతి భక్తుడు ప్రశాంతంగా, భద్రతతో స్వామి వారిని దర్శించుకోవడానికి సమగ్ర ప్రణాళికతో కట్టుదిట్టమైన బందోబస్తు అమలు చేస్తున్నాము అని తెలిపారు. అనంతరం స్వామి వారిని జిల్లా ఎస్పీ దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గద్వాల్ డీఎస్పీ వై. మొగిలయ్య, గద్వాల్ సీఐ టంగుటూరి శ్రీను, శాంతినగర్ సీఐ టాటా బాబు, మల్దకల్ ఎస్సై నందికర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కుటిల రాజకీయాలు తట్టుకోలేకే కాంగ్రెస్ పార్టీలోకి ఈట ఆంజనేయులు



**జడ్చర్ల, డిసెంబర్ 04, ప్రజా జ్యోతి**

తాటిపర్తి గ్రామ మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు ఈట ఆంజనేయులు బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న కుటిల రాజకీయ వాతావరణంతో విసిగిపోయి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్‌లోకి ఇతర పార్టీల నుంచి వలస వచ్చిన ఒక నేత తమపై కక్ష సాధిస్తూ, సవితి ప్రేమ పేరుతో ఇబ్బందులు కలిగించడాన్ని ఇక భరించలేనని ఆయన స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి తమ ధ్యేయమని, అందుకే ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో చేరడం ద్వారా ప్రజా సేవను మరింత బలోపేతం చేయాలనుకుంటున్నానని చెప్పారు. కుటిల రాజకీయాలను ప్రోత్సహించే వ్యక్తులు ఎక్కడ ఉన్నా ఆ పార్టీ నిలదొక్కుకోలేదని మండల, జిల్లా స్థాయి నాయకులు అటువంటి వ్యక్తులను గుర్తించి దూరం చేయాల్సిన అవసరం ఉందని ఆంజనేయులు సూచించారు. గురువారం భూత్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఆయనకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి తాటిపర్తి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రదీప్ రావు, మాజీ ఎంపీటీసీ పుల్లయ్య, మాజీ వార్డు సభ్యులు సి. రఘునందన్, నేతలు వంగూరు యాదయ్య, చెన్నయ్య తదితరులు హాజరయ్యారు.

# చిత్తడి నేలల సంరక్షణపై దృష్టి

**జిల్లా కలెక్టర్ పెద్ద చెరువు, కొత్త చెరువు పరిశీలన**

**జలవనరుల పరిరక్షణకు చర్యలు వేగం**

**మహబూబ్ నగర్ డిసెంబర్ 04 ( ప్రజా జ్యోతి బ్యూరో)**

జిల్లా స్థాయి చిత్తడి నేలల కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మహబూబ్‌నగర్ మండల పరిధిలోని పెద్ద చెరువు, కొత్త చెరువులను పరిశీలించారు. చెరువుల ప్రస్తుత పరిస్థితి, నీటి నిల్వ, పర్యావరణ వ్యవస్థ, పక్షుల వలసలు వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణ, కాలుష్యం నివారణ, ఆక్రమణల నియంత్రణపై తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. చిత్తడి నేలలు పర్యావరణ సమతౌల్యానికి ఎంతో కీలకమని, ఇవి నీటి వనరులకు మాత్రమే కాకుండా జీవవైవిధ్యానికి కూడా ముఖ్యమని పేర్కొన్నారు. పరిశీలనలో నగర పాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిఎఫ్‌వో సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# "ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### చిన్నంబావి మండల అగ్రికల్చర్ ఏ ఈ ఓ సాయి రెడ్డి మండల మహిళా సమాఖ్య.సీసీ కే.శ్యామల






**చిన్నంబావి,డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వనపర్తి జిల్లా కలెక్టర్.ఆదేశనుసారముగా ఖరీఫ్ ( 2025–26) సీజన్ లో భాగంగా చిన్నంబావి మండల పరిధిలోని బెక్కెం, గూడెం, పెద్దదగడ, చిన్న దగడ గ్రామపంచాయతీ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని అగ్రికల్చర్ ఆఫీసర్, సాయి రెడ్డి సీసీ కే.శ్యామల తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ రకం 2389 రూపాయలు, కామన్ రకం 2369 ఉంటుందని తెలిపారు. బోనస్ 500 క్వింటాల్ కు ధాన్యంలో తేమ శాతం 14 కి మించకుండా ఉండాలని, బాగా ఎండబెట్టి తాలు మట్టి లేకుండా ఉండే విధంగా చూడాలని, వరి ధాన్యం రైతులు దళారులను నమ్మి మోస పోకుండా ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐకెపి ఆధ్వర్యంలో జరిగిన కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్, సీసీలు, గ్రామ సంఘం అధ్యక్షురాలు, గ్రామ రైతులు, మహిళా సంఘాల సభ్యులు, బుక్ కీపర్ నరసింహ, గూడెం శాంతయ్య, చిన్నదగడ కురుమయ్య, బెక్కెం నరసింహ బుక్ కీపర్ పాల్గొన్నారు.

## మహిళల సాధికారత ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా

# ప్రభుత్వం పలు పథకాల అమలు

### ఎనబెట్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎల్లేని.ఉమాదేవి భర్త డిష్ సురేష్

**కొల్లాపూర్ డిసెంబర్ 4 ప్రజా జ్యోతి**

కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల పరిపాలనలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ఉచిత ఆర్టీసీ ప్రయాణం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ రూ.500కు గ్యాస్ సిలిండరు ఇందిరమ్మ ఇళ్లు సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు ఇప్పటికే గ్రామాలలో లబ్ధిదారులకు అందజేశారు ఇంకా మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ప్రభుత్వ సపోర్టు ఉన్నది అని కాంగ్రెస్ పార్టీ నిలబడిన సర్పంచ్ అభ్యర్థి ఎల్లేని ఉమాదేవి వివరించారు. కోటీ మహిళలను కోటీశ్వరులు చేయడం లక్ష్యం గా ప్రభుత్వం పని చేస్తుందని మహిళలను ఆర్థికంగా మరింత బలపడేలా ప్రభుత్వ ప్రణాళికలు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల పైన ఆలోచించిన ప్రభుత్వం కాంగ్రెస్ అని పేర్కొన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలు పెట్రోల్ బంకుల యాజమాన్యం సోలార్ ప్లాంట్లు ఆర్టీసీ బస్సుల యాజమాన్యం వంటి అవకాశాలు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించింది

తెలంగాణ రాష్ట్రాన్ని అధిక అప్పులు కార్పొరేట్ పాఠశాలలు ఆసుపత్రుల ఖర్చులు పెండ్లిళ్లలో ఆడంబరాలు ప్రజలను ఆర్థికంగా బిఆర్ఎస్ పార్టీ



పరిపాలనలో జరిగాయి అని వారి ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి 22 వేల కోట్లు గ్రామాలలో లబ్ధిదారులకు అవకాశం కాంగ్రెస్ పార్టీ కల్పించింది ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్ల పనులు వేగంగా కొనసాగుతున్నాయని మాట్లాడారు.మహిళలకు చీరలు మహిళా సంఘాలకు.ఎస్.హెచ్.జి. రుణాలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కాంగ్రెస్ ప్రభుత్వం లో గ్రామాలలో లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వంలో లబ్ధి పొందారని మాట్లాడారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేకల నాగరాజు పాశం నాగరాజు మాజీ ఎంపీపీ చిన్న నిరంజన్ రావు పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రాణ రక్షణకు 99 పోలీస్ సిబ్బందికి శిక్షణ




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 04:**

వేగవంతమైన రక్షణ కోసం ఎర్రవల్లి మండల కేంద్రంలో 10వ బెటాలియన్ లో 99 మంది పోలీస్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ.తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ అదనపు డీజీపీ శ్రీ సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు 10వ బెటాలియన్ పోలీస్ సిబ్బందికి రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన చర్యలపై ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నారు.ఈ శిక్షణ 1వ బెటాలియన్ యూసుఫ్‌గూడ, హైదరాబాద్ లో రిజర్వ్ ఇన్స్పెక్టర్ శోభన్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొనసాగుతుంది.ఈ శిక్షణలో విపత్తులు సంభవించినప్పుడు, అనుకోని సంఘటనలు జరిగినప్పుడు ప్రాణ రక్షణకు ఉపయోగించే ఆధునిక పరికరాలపై ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నారు.ముఖ్యంగా ఎయిర్‌లిఫ్టింగ్ బ్యాగ్, హైడ్రాలిక్ ర్యామ్ సెట్, ఫ్లోటింగ్ పంప్,ఇన్‌స్పెక్షన్ హెూల్ మేకర్,రోటరీ రెస్క్యూసా,కార్బైడ్ టిప్ చైన్స్,డైమండ్ టిప్ చైన్స్ పరికరాల వినియోగం, విపత్తు సమయంలో రక్షణ చర్యలు తీసుకునే పద్ధతులపై ప్రాక్టికల్ శిక్షణ అందిస్తున్నారు.ఈ శిక్షణ ద్వారా విపత్తుల సమయంలో ప్రజలను తక్షణమే రక్షించడానికి, సత్వర చర్యలు చేపట్టడానికి,సిబ్బంది నైపుణ్యాలను మరింత మెరుగుపర్చడం ప్రధాన లక్ష్యం అని ప్రజల ప్రాణ రక్షణలో భాగంగా సిబ్బందికి అందిస్తున్న ఈ ప్రత్యేక శిక్షణ అత్యంత ప్రాముఖ్యమైనదిగా భావిస్తున్నామని, విపత్తుల సమయంలో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉండబోతోందన్న నమ్మకం వ్యక్తం చేస్తూ ప్రజలకు ఉపయోగపడే ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని పదవ బెటాలియన్ కమాండెంట్ ఎం.జయరాజు హర్షం వ్యక్తం చేశారు.

## అమ్మాయి పల్లి గ్రామం 5వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థిగా చారకొండ బాబు నామినేషన్

**చిన్నంబావి, డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండలం, అమ్మాయి పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని 5వ వార్డు సభ్యునిగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా చారకొండ బాబు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. క్లస్టర్ వెలగొండ గ్రామపంచాయతీ పరిధిలోని నామినేషన్ కేంద్రంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఆయన నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా చారకొండ బాబు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలకు మనస్ఫూర్తిగా సేవ చేయడానికి ఉపయోగించుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బచ్చలకూర స్వామి, బండారు స్వామి, దర్గయ్య బండారి, బచ్చలకూర శివ, బచ్చలకూర అశోకు, డబ్బా నరసింహతో పాటు పలువురు నాయకులు, గ్రామ పెద్దలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## అలివేల్మంగా సమేత లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పగడాల రూరల్ డెవలప్మెంట్

### ప్రజావైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్

**కొల్లాపూర్ డిసెంబర్ 4 ప్రజా జ్యోతి**

రామాపురం గ్రామం అలివేలు మంగమ్మ సమేత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి రామాపురం గ్రామ ప్రజల ఆలయ కమిటి సభ్యుల ఆహ్వానం మేరకు గురువారం రోజు రామాపురం పెద్ద గుట్ట పైన ఉన్న వెంకటేశ్వర స్వామి టెంపుల్ ఆవరణలో స్వామివారి కళ్యాణ మహోత్సవానికి అలివేల్మంగా సమేత లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నవదశ (19వ) వార్షికోత్సవం స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి. పగడాల రూరల్ డెవలప్మెంట్ హాస్పటల్ కొల్లాపూర్ లో స్థాపించి చుట్టుముట్టు పక్కల ఉన్న గ్రామాల ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించి బడుగు బలహీన వర్గాల ప్రజలకు చేయూత అందించి మానవత్వాన్ని చాటుకున్న డాక్టర్ పగిడాల శ్రీనివాస్. నియోజకవర్గంలో ఉన్న ప్రాంత ప్రజలకు పాడిపంటలతో సుఖశాంతులతో ఉండాలని స్వామి వారి చల్లని దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా కాపాడాలని మనసారా స్వామివారిని కోరుకున్న ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. కార్యక్రమంలో. పొట్టినేని గోపాలకృష్ణ.నాయుడు,బయ్య వెంకటస్వామి,బెమిని కురుమయ్య,గడ్డం శ్రీనివాస్ యాదవ్,గ్రామ పెద్దలు ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.